ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 12
సంచిక : 75
పేజీలు : 3

శనివారం, అక్టోబర్ 18, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి

**- టన్ను ధర రూ. 25 వేలు ఉండేలా కృషి**

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**




**టీ మీడియా, అక్టోబర్ 17, అశ్వారావుపేట:**వాతావరణం, సాంకేతికత మార్పులకు అనుగుణంగా రైతులు పంట మార్పిడి, సాగులో యాజమాన్యం పద్ధతులను అవలంభించాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆయిల్ ఫెడ్ పామాయిల్ కేంద్రీయ నర్సరీలో ఆధునిక పద్ధతిలో పామాయిల్ విత్తనాలు నాటే కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి లో మంత్రి తుమ్మల మాట్లాడుతూ

మిగతా 3లో

# రైజింగ్ విజన్లో విద్యుత్ శాఖ కీలక పాత్ర..

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
- **ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల సమీక్ష**

**టి మీడియా,అక్టోబర్ 17,ఖమ్మం:**

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సీఎం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అందిన ప్రతి సలహా నోట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కోరిన విధంగా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్టడీ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా రెండు 400 కేవి సబ్ స్టేషన్ లను మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 5 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, ప్రతి యంగ్ ఇండియా స్కూల్ ఒక గ్రామం తలపిస్తుందని, కొత్త పారిశ్రామిక పార్కులను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ పంపిణీ, రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలని అన్నారు.విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని, పొలం బాట కార్యక్రమం కింద ప్రతివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ




నివారణ చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వరదల, వర్షాల సమయంలో నీటిలోనే వెళ్లి మన విద్యుత్ సిబ్బంది పనిచేసి రికార్డు సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేస్తున్నారని అన్నారు.ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బంది కృషి ఫలితాన్ని కొద్దిమంది తమ స్వార్థం కోసం చెడగొట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పని చేస్తూ విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. గతంలో సంవత్సరాలుగా పదోన్నతులు, బదిలీలు జరగలేదని, మన ప్రజా ప్రభుత్వంలో పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగాయని, ఇటీవల డైరెక్టర్ల నియామకం కూడా చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.లైన్ మెన్ నుంచి



సీఎండి వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తే మంచి ఫలితాలు మన విద్యుత్ శాఖ సాధిస్తుందని అన్నారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిబ్బందికి యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. 1912 నెంబర్ ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం కావాలని అన్నారు. డయల్ 1912 కు తానే స్వయంగా ఫోన్ చేసి పరీక్షిస్తానని డిప్యూటీ సీఎం అన్నారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు రావద్దని, వ్యవసాయ విద్యుత్ నూతన కనెక్షన్ దరఖాస్తులను త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నీటి పారుదల మేజర్ కాల్వలు, భూముల వద్ద సోలార్ విద్యుత్ ప్యానల్స్, మీడియం ప్రాజెక్టుల వద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దేవాదాయ భూములలో కూడా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచడం వల్ల తక్కువ ధరకు సరఫరా చేయవచ్చని తెలిపారు.పైలెట్ ప్రాజెక్టు క్రింద మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలోని కొన్ని గ్రామాలలో పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయానికి కూడా ఆసక్తి గల వారికి సోలార్ విద్యుత్ పంపు సెట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. గృహజ్యోతి లబ్దిదారులకు జీరో బిల్లు అందిస్తూ ప్రభుత్వం నెలకు ఆ కుటుంబానికి ఎంత బిల్లు ప్రభుత్వం చెల్లిస్తుందో తెలియజేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూలి గత సమ్మర్ లో మనకు ఎక్కడా ఇబ్బంది రాలేదని, రాబోయే వేసవి కాలం కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా సబ్ స్టేషన్ దెబ్బతింటే సత్వరమే ఇతర సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగేలా వ్యవస్థ 90 శాతం పైగా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడరు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డైరెక్టర్ లు వి. మోహన్ రావు, వి. తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్, సి. ప్రభాకర్, సిఈలు టి. సదర్ లాల్, కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, ఆర్ చరందాస్, ఉమ్మడి జిల్లా ఎస్.ఈ. లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు

- **మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
- **బీసీహాస్టల్ పనులకు శంకుస్థాపన**

**టి మీడియా,అక్టోబర్17, ఖమ్మం:** ఖమ్మం నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి శుక్రవారం స్థానిక ముస్తఫా నగర్ లో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ముస్తాఫా నగర్ లో బీసి వసతి గృహం కోసం నూతన భవన నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం నగరంలో పాతబడి కూలిపోయే స్థితిలో ఉన్న 3 సంక్షేమ హాస్టల్స్ నిర్మాణానికి ప్రభుత్వం మొత్తం 9 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ఈ హాస్టల్స్ నిర్మాణ పనులు పూర్తి నాణ్యతతో చేపట్టాలని, భవిష్యత్తులో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ప్రజల



అంగీకారం ఉంటే బోనకల్ రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోకపోతే రోగాల బారిన పడి డబ్బులు అనవసరంగా ఆసుపత్రిలో ఖర్చు అవుతాయని అన్నారు.ఖమ్మం నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని త్వరలో త్రాగునీటి సౌకర్యం కల్పన కోసం మరో 220 కోట్లు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ ఖమ్మంలో మంచినీటి సమస్య ఉండటానికి వీలు లేదని, ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగు నీరు అందాలని అన్నారు.మనం కష్టపడి సంపాదించిన డబ్బులు పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టాలని, అనవసరంగా ఆసుపత్రుల పాలు చేయవద్దని అన్నారు.

మిగతా 3లో



# బీసీ బిల్లుకు బిజెపి మోకాళ్ల అడ్డు

## కారేపల్లిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**టీ మీడియా, అక్టోబర్ 17, సింగరేణి ( కారేపల్లి):** బీసీ 42శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అడ్డకోవటాన్ని నిరసిస్తూ శుక్రవారం సీపీఐ(ఎం) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో కేంద్రం నిర్వహించిన తీరును నిరసించారు. ఈ సందర్భంగా తలారి దేవ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ 42 శాతం బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటుందని జనగణన పూర్తి చేసి బీసీ కులాల జనాభాసంఖ్యకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం ప్రవేశపెట్టిందని అందుకు బిఆర్ఎస్ బిజెపి అన్ని పక్షాలు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. గవర్నర్ ఆమోదం పెండింగ్లో పెట్టి అటు కేంద్ర ప్రభుత్వం బిల్లుని పాస్ చేయకుండా ఉద్దేశపూర్వకంగానే ఆప్ చేసి అందుకు తమ కారణం కాదన్నట్లు నటిస్తుందని గవర్నర్లు కేంద్ర బిజెపి ప్రభుత్వ వాదులుగా అపవాదించ పడుతున్నారని ,బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణం 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ ఎన్నికల పోటీ 42 శాతం అమలు చేస్తామని చెప్పడం సరికాదని కేవలం ఎన్నికల్లో పోటీకి మాత్రమే ఈ బిల్లు పరిమితం కాకుండా విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్ అవకాశం కలగాలంటే బిల్లును తప్పనిసరి పాస్ చాయించాల్సిన అవసరం ఉందని అందుకు



అవసరమైతే అఖిలపక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిల్లుని అమలుపరచుకునేలా చూడాలని ఇప్పటికే స్థానిక సంస్థల పాలన లేని కారణంగా అభివృద్ధి కుంటుపడిందని కేంద్రం నుండి రావాల్సిన నిధులు రాకుండా పోతున్నాయని బిల్లును అమలు జరుపుకొని ఎన్నికలను జాప్యం చేయకుండా త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి,శాఖ కార్యదర్శి అన్నవరపు కృష్ణ, నాయకులు ముక్కా సీతారాములు, కర్నపల్లి రాయమల్లు,అరెల్లి శ్రీరాములు,వెంకన్న,రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ సిబ్బందిపై పోడు గిరిజనులు దాడి



**టి మీడియా, అక్టోబర్ 17,పినపాక ప్రతినిధి:**కరకగూడెం మండలంలోని పోడు భూములలో ఫారెస్ట్ అధికారులు, పోడు సాగు చేసుకుంటున్న గిరిజనుల ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి.శుక్రవారం కరకగూడెం మండల పరిధిలోని అశ్వాపురంపాడు అటవీ ప్రాంతంలో వలస గిరిజనులు వేట కొడవళ్ళతో సెక్షన్ ఆఫీసర్ గోవింద్, బీట్ ఆఫీసర్ కోటి పై దాడి చేశారు. దీంతో వారికి స్వల్ప గాయాలు కాగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

## మల్లి బాబు యాదవ్, సింహాద్రి యాదవ్

**టీ మీడియా, అక్టోబర్ 17 ,కామేపల్లి:**



జూబ్లీ హిల్స్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ నాయకులు నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుండి ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయి మెజారిటీతో గెలవడం ఖాయమని ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ ర్యాలీలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఖమ్మం నుండి దాదాపు పది వాహనాలలో తరలి వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతం అని మరొకసారి రుజువైందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోపుచ్చకాయల కృష్ణ, మల్లె బోయిన శ్రీనివాస్, డేగల ఉపేందర్, జోనబోయిన పాపయ్య పుట్ట ఉపేందర్, చింతల పెద్ద వెంకయ్య, మేకల లక్ష్మీనారాయణ, సత్తి వెంకన్న, మంద నాగేశ్వరావు, డేగల రాజు, వెంకటరెడ్డి,శివ , సత్తి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

### చీఫ్ జస్టిస్ మీద దాడిని ఖండిస్తూ నిరసన

**టీ మీడియా ,అక్టోబర్ 1,7 ముదిగొండ :** ముదిగొండ తహశీల్దార్ కార్యాలయం ముందు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం ఎంఆర్పిఎస్ ముదిగొండ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ , ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఎమ్మార్పిఎస్ ఎంఎస్పి ఇన్చార్జ్ కందికట్ల విజయ్, మాదిగ ,మహిళా అధ్యక్షురాలు భవాని చౌదరి, హాజరై మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగ మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడు అయినందువల్లే ఈ ఘటన జరిగింది అని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, బిఆర్ఎస్ మండల నాయకులు బంక మల్లయ్య ,సిపిఎం నాయకులు కట్టకూరు ఉపేందర్, మట్టెల సతీష్,నాయకులు కళ్యాణ్, భద్రయ్య,ఎమ్మార్పిఎస్ ఎమ్మెస్ పి మండల ఇన్చార్జి లంజపల్లి భద్రం మాదిగ విహెచ్పిఎస్ రాంబాబు,నాయకులు రామకృష్ణ, బొడ్డు వెంకటేశ్వర్లు, పంది వీరబాబు, గోపాలరావు, రాంప్రసాద్, ఉపేందర్, నాగ, పాల్గొన్నారు.

## ఏఎస్పీ ఆధ్వర్యంలో బెల్టు షాపులపై దాడులు

**టీ మీడియా, అక్టోబర్ 17, భద్రాచలం :** భద్రాచలంలో శుక్రవారం పలు బెల్టు షాపులపై భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ రైడ్‌లో అధిక సంఖ్యలో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, బస్టాండు ఎదురుగా, చర్ల రోడ్డులోని పలు దుకాణల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. పట్టణంలోని పలు పాఠశాలలు, కాలనీలోని ఇళ్ల మధ్యలో, జాతీయ రహదారి పక్కనే బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో నేరుగా ఏఎస్పీ పర్యవేక్షణలోనే రైడ్ చేశారు. పోలీసుల రైడ్ సమాచారాన్ని పలువురు బెల్టు దుకాణదారులు ముందుగానే తెలుసుకుని తమ దుకాణాలను మూసేసి పరారయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్యాంకుమార్, సతీశ్, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



## విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**టీ మీడియా, అక్టోబర్ 17, కొణిజర్ల** :మండల పరిధిలో నీ స్థానిక విజయ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్ , వైస్ చైర్‌పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, పెద్దల ఆశీర్వాదాలు అందించారు.చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్ మాట్లాడుతూ, కొత్త విద్యార్థులకు స్వాగతం పలికి, వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ పరుపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ, కొత్తగా చేరిన విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం తెలిపారు. విద్యార్థులు కృషి, క్రమశిక్షణతో చదువులో మరియు వ్యక్తిత్వ వికాసంలో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.చిన్నయ్య , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్. డాక్టర్ శ్రీనివాస్ , ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా , తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా ను అరికట్టేందుకు చర్యలు

**టీ మీడియా అక్టోబర్ 17 ముదిగొండ :** సీఐ మురళి ఆదేశాలతో ముదిగొండ మండలం గంధసిరి మున్నేరు వద్ద జెసిపి సాయంతో గాడి తీయించిన పోలీస్ సిబ్బంది, అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పోలీసులు చేపడుతున్న చర్యలు అధిగమించి అక్రమంగా ఇసుక రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. లిఅక్రమ ఇసుక రవాణాలను సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఓ ప్రకటనలో తెలిపిన సీఐ మురళి తెలిపారు.

## కబడ్డీ రీజనల్ మీట్ పోటీలు ప్రారంభం



**టీ మీడియా, అక్టోబర్ 17, కొత్తగూడెం** :ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం డబ్ల్యూపిఎస్ %డ% జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ రీజనల్ మీట్ పోటీలు రుద్రంపూర్‌లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డీవైపీఎం జి.హరీష్ (హానరరీ సెక్రటరీ), ఏఐటీయూసీ ప్రతినిధి బి.వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీవైపీఎం జి.హరీష్ మాట్లాడుతూ.. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. రీజనల్ లెవెల్ లో ప్రతిభ కనబరిచిన వారిని కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో- ఆర్డినేటర్ భూక్యా భీముడు పాల్గొన్నారు.




## స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో దీపావళి సంబురాలు

**టి మీడియా,అక్టోబర్ 17,ఖమ్మం:**



స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా దీపావళి సంబురాలను ఆనందోత్సవాలతో నిర్వహించారు. తొలుత పాఠశాల చిన్నారులు లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ అనుకూల బాణా సంచాలను కాల్చి వేడుకలు నిర్వహించారు. పాఠశాల చిన్నారులంతా బాణా సంచాల వెలుగులలో ఉత్సాహంగా గడిపారు. పాఠశాలలో ప్రమిదలను వెలిగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ దీపావళి సంబురాలను పర్యావరణ అనుకూలంగా జరుపుకోవాలని తెలిపారు. బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లల పక్కనే ఉండి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ దీపావళి అందరి ఇళ్లలో వెలుగులు తీసుకొని రావాలని ఆకాంశించారు. సంస్కృతి,సంప్రదాయాలని భావితరాలకి అందించటంలో స్మార్ట్ కిడ్జ్ ఎప్పుడు ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

### -తాహసిల్దార్ కు వినతి పత్రం



**టీ మీడియా ఆగస్టు 17, కామేపల్లి** :సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ సుధాకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగాఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్లప్రసాద్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో వాదనలు జరుగుతున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి చీఫ్ జస్టిస్ పై షఉస్ విసిరి దాడికి పాల్పడ్డారని ఇది భారత రాజ్యాంగం పై జరిగిన దాడి అని అన్నారు. తక్షణమే నిందితుడి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా, మండల నాయకులు పి ప్రభాకర్ మాదిగ, మోహన్ రావు మాదిగ, ఎన్ వెంకన్న బి బలరాం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**టీ మీడియా ,అక్టోబర్ 17 , కామేపల్లి:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుండా అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం విధానాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామేపల్లి లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల మాజీ కార్యదర్శి బాధావత్ శ్రీను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా అడ్డుకుంటుందని ఆరోపించారు. దీనిపై తమ పార్టీ దశల వారి ఆందోళనకు సిద్ధమవుతుందని అన్నారు దేశంలో అధికంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంతోపాటు ఉద్యోగ ఉపాధి రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కిన్నెర రామచంద్రయ్య, అమంచి అంజయ్య, రామకృష్ణ, భాగం రామారావు, లింగస్వామి, ఖాసీం, అద్దంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మేలైన విత్తన సేకరణ చేసుకోవాలి

**-కో ఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్**



**టి మీడియా, అక్టోబర్ 17,పినపాక ప్రతినిధి:**భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లి గ్రామంలో శుక్రవారం నాణ్యమైన విత్తనం సేకరణలో భాగంగా వరి పంటలో డబ్ల్యూ జి ఎల్ 44 సిద్ధిరకం పై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం , తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా క్వాలిటీ సీడ్ ఫర్ విలేజ్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం అంతటా నిర్వహించామని, అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో వరి రకాలు డబ్ల్యు జి యల్ 44, డబ్ల్యూ జి ఎల్ 1537, పెసరలో ఎంజిజి 295 రైతులకు 834 కిట్లను అందించడంలో కృషి విజ్ఞాన కేంద్రం కిలక పాత్ర పోషించిందన్నారు. వరిలో చీడ పీడల యాజమాన్యం గురించి,వరిలో నేరుగా వెదజల్లే పద్ధతుల గురించి వివరించారు. డాక్టర్ హేమ శరత్ చంద్ర మాట్లాడుతూ, కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు సేవ చేయడానికి వివిధ రకాల సాంకేతిక పద్ధతులను, సమయానుగుణంగా శిక్షణ కార్యక్రమాలతో పాటు నాణ్యమైన వంగడాలని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎం. సి. చటర్జి, వ్యవసాయ విస్తరణ అధికారి రమాదేవి, రైతులు పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం డబ్ల్యూ జి యల్ 44 సిద్ధిరకం వేసిన క్షేత్రాన్ని శాస్త్రవేత్తలతో కలసి సందర్శించారు.

# బీసీ బంద్ కు మద్దతు

**- గోడ పోస్టర్లు రిలీజ్ చేసిన డిప్యూటీ సీఎం**



**టీ మీడియా ,అక్టోబర్ 17, ఖమ్మం** : బంద్ కు కాంగ్రెస్ పార్టీ మరియు ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు పూర్తి మద్దతు తెలియజేసి పోస్టర్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా వర్తక సంఘ వ్యాపార సంఘ స్కూల్స్ కాలేజీ యజమానులందరికీ ఖమ్మం ప్రజలందరికీ మా విజ్ఞప్తి సంపూర్ణ మద్దతు తెలిపి బంధు సక్సెస్ చేయాలని కోరుచున్నాము స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో మండలిలో ఏకగ్రీవ తీర్మానం చట్టం చేసి ఎన్నికలు వెళ్తే కోర్టులు వల్ల బ్రేక్ పడ్డది దీని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా జాయింట్ ఆక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ ఆర్ కృష్ణయ్య కో చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర బందు ప్రకటించిన నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున బంధు చేయాలని ఖమ్మం జిల్లా బందును వ్యాపార వర్గాలు ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్లు సంపూర్ణ మద్దతు తెలియజేసి బందును విజయవంతం చేయాలని బీసీలందరూ మన వాటా కోసం మన పోరాటం రోడ్లమీద కొచ్చి మండలాల్లో డివిజన్ స్థాయిలో కూడా బందు విజయవంతం చేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీఖమ్మం జిల్లా కన్వీనర్స్ పిండిప్రోలు రామమూర్తి బత్తిని మధు గౌడ్ నాగ రామాచారి మోత్కూరు వెంకటేశ్వర చారి మొరం పోతగాని రమణ కుమార్ పాపారావు యామ రవి బచ్చలకూర పద్మాచారి లగిశెట్టి మహేష్ గుడిగంటి వీరన్న కాసాని బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగునికి ట్రై సైకిల్ పంపిణి

**-సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వర్రావు**



**టీ మీడియా, అక్టోబర్ 17, ముదిగొండ :** వెంకటాపురం గ్రామం లో మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య నివాసం లో వెంకటాపురం గ్రామానికి చెందిన వికలాంగుడు పందుల రాములు కు ఖమ్మం జిల్లా రైతు సంక్షేమ నిధి ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ జిల్లా కార్యదర్శి సామినేని వెంకటేశ్వర్రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు ట్రై సైకిల్ ను అందజేశారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కందుల బాలచందర్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంట వెంకట్రావు కిసాన్ సెల్ అధ్యక్షులు కందుల శంకరయ్య నాయకులు కట్ల సత్యనారాయణ కట్ల పుల్లయ్య కందుల బాబు పొన్నం రమేష్ మీగడ శ్రీను నాగేశ్వర్రావు రెంటాల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పందుల రాములు రైతు సంక్షేమ నిధి ట్రస్ట్ వారికీ ధన్యవాదములు తెలియజేసాడు.

## యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**టీ మీడియా, అక్టోబర్ 17, ముదిగొండ :**



మేరా యువభారత్ ఖమ్మం , ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల అకౌంటెంట్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్ సహకారంతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిగొండ మండల తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ పాల్గొన్నారు. యువతీ యువకులు మూడు రకాల క్రీడా పోటీలు కబడ్డీ, షటిల్, రన్నింగ్, తగ్గ ఫర్ క్రీడా పోటీలో 160 మంది యువతి యువకులు పాల్గొనడం జరిగింది.యువతకు మరియు మానసిక ప్రశాంతత కోసం క్రీడా పోటీలు కూడా మంచి ఆరోగ్యం మరియు జ్ఞాపకశక్తి ఉంటుందని ప్రతిరోజు కొంత సమయం క్రీడా పోటీలకి ప్రాధాన్యం ఇవ్వాలని తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ తెలిపారు.అనంతరం గెలుపొందిన విజేతలకు ఏఎస్ఐ అబ్దుల్ కలీక్ ట్రోపీలు , సర్టిఫికెట్స్ మెడల్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమల్ల పాపయ్య కానిస్టేబుల్ అంజయ్య, పి.టి యూనిస్ కళాశాల ప్రిన్సిపాల్ కే.గురవయ్య , ఎమ్.సతీష్ రెడ్డి డి. రమణ కళాశాల అధ్యాపకులు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## టీ కేఫ్ ప్రారంభించిన దండి సురేష్, సీఐ రాజు

**టీమీడియా, అక్టోబర్ 17, ఖమ్మం రూరల్:** మండలం రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్ఆర్ టీ కేఫ్ ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఖమ్మం రూరల్ సీఐ రాజు రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు.కేప్ నిర్వాహకులు కొడవకంటి వీరన్న ను అభినందించారు. యువకులు స్వయం ఉపాధితో ఎదగాలని వ్యాపారం దినదిన అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నువ్వుల రవికుమార్ వీరబాబు అశోక్ లింగన్న మండల నాయకులు యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన జీవితం

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**



**టి మీడియా,అక్టోబర్ 17,పాల్వంచ:** పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన సమాజ స్థాపన జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని కుంటి నాగులగూడెంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు నిరుద్యోగం, చదువుకోవాల్సిన వయసులో పనికి వెళ్లడం లాంటి ప్రధానమైన కారణాలు పేదరికంను సూచిస్తాయని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడం, దారిద్రరేఖకు దిగువన ఉన్న వారికి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా పేదరికం తగ్గించవచ్చు అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామాలలో బాల్య వివాహాలను నిషేధించాలని కోరారు. పేదరికంను తగ్గించడం కోసం మహిళలు డ్వాక్రా గ్రూపులో చేరడం మరియు స్వయం సహాయక ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తోట మల్లేశ్వర రావు, పాల్వంచ టౌన్ ఎస్ఐ జీవన్ రాజ్, పారా లీగల్ వాలంటీర్స్ బాడీషా బిక్షమయ్య, ఎం. జానకిరామ్, కె.వీరభద్రం,ఆర్. పి నాగమణి, గ్రామ పెద్దలు దశరాజు, రమేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలి

**హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి**



**టీ మీడియా, అక్టోబర్ 17, సింగరేణి ( కారేపల్లి):** సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హెల్త్ సూపర్‌వైజర్ బి. విజయలక్ష్మి అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండలం మోట్లగూడెం ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం (హెల్త్ సబ్ సెంటర్) ఆధ్వర్యంలో రేలకాయలపల్లి సమీకృత గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి సీపీఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. గుండెపోటు వచ్చినప్పుడు తక్షణ సహాయం అందించడానికి సీపీఆర్ ఎలా చేయాలో చేసి చూపించారు. సీపీఆర్ అనేది ఒక అత్యవసర ప్రాణ రక్షణ పద్ధతి అని, ఎవరైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు మెదడు ఇతర ముఖ్య అవయవాలకు రక్తాన్ని, ఆక్సిజన్ ను సరఫరా చేయడానికి సీపీఆర్ సహాయ పడుతుందన్నారు. అంతకుముందు విద్యార్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి మహాలక్ష్మి, ఏఎన్ఎంలు కళావతి, సునీత, ఆశా కార్యకర్త పద్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు చదివే సరైన మార్గం

**-జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి**



**టీ మీడియా, అక్టోబర్ 17, ఇల్లెందు :** పేదరిక నిర్మూలనకు చదివే సరైన మార్గమని ఇల్లెందు కోర్టు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శుక్రవారం ఇల్లెందు మున్సిపాలిటీ కార్యాలయం పక్కన ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాలలో అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. అలాగే బాలికలు సొంతంగా వారి కాళ్ల మీద వాళ్ల నిలబడేలా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వర రావు, న్యాయవాది పిరమిడ వెంకటేశ్వర్లు, వార్డెన్ సునీత, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి

మొక్కలు పెంపకంలో గతంలో తలెత్తిన వైఫల్యాలను అధిగమించి పొట్టి రకం,అధిక దిగుబడులు తో పాటు చీడపీడలు తట్టుకునే నాణ్యమైన పామాయిల్ మొక్కలను రైతులకు అందజేయడానికి మలేసియా నుండి విత్తనాలు తెచ్చి మొక్కలు పెంచుతున్నామని అన్నారు.రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా టన్ను గెలలు ధర రూ.25 వేలు ఉండేలా స్థిరీకరణ కు కృషి చేస్తున్నామని భరోసా కల్పించారు. సాగు విస్తీర్ణం కు అనుగుణంగా పరిశ్రమలు నిర్మిస్తామని అన్నారు.

**కొబ్బరి అభివృద్ధి బోర్డ్ ను ఏర్పాటు చేయాలి: మ్మెల్యే**

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. నియోజక వర్గంలో అభివృద్ధి లో తుమ్మల పాత్ర అమోఘం అని,వ్యవసాయం,సామాజికంగా నూతన వరవడి తీసుకురావడం తుమ్మ ఆదర్శం అని కొనియాడారు. పామాయిల్ తర్వాత కొబ్బరి సాగు ఉన్నందున తెలంగాణ రాష్ట్రానికి కొబ్బరి అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు దిశగా కృషిచేయాలని, అచ్యుతాపురం లో అటవీ పరిశోధనా కేంద్రం పునరుద్ధరించాలని, నర్సరీలు కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి అని,నాణ్యమైన నేల,సారవంతం అయి మృత్తిక ఉన్నందున నర్సరీలను ప్రోత్సహించడం తో ఈ ప్రాంత గిరిజనులు ఆర్థిక సాధికారత సాధిస్తారని మంత్రి తుమ్మలను కోరారు.

**మీడియా నిరాకరణ**

ఆయిల్ ఫెడ్ చైర్మన జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. ఆయిల్ ఫెడ్ సంస్థల్లోకి ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా నిరాకరిస్తూ ఇచ్చిన సర్క్యులర్ సంస్థ అధికారులు అత్యుత్సాహం మే నని,మీడియా స్వేచ్ఛకు భంగం కలిగేలా తీసుకున్న నిర్ణయానికి చింతిస్తున్నాను అన్నారు. 10 వేలు మంది రైతులు పామాయిల్ లబ్ధిదారులు గా ఉన్నారని, గత వైఫల్యాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుంకుంటున్నానని,ప్రతీ రైతు ఆర్థికాభివృద్ధి ఆయిల్ ఫెడ్ కృషి చేస్తుంది అని అన్నారు.11 లక్షల ఎకరాలకు పామాయిల్ సాగును విస్తరిస్తామని, ఉమ్మడి 11 జిల్లాల్లోనూ పరిశ్రమలు నిర్మిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,ఎండీ శంకరయ్య,ఉన్నతాధికారులు సుధాకర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, ఓఎస్డీ కిరణ్ కుమార్,డీఓ నాయుడు రాధాక్రిష్ణ,మేనేజర్ లు నాగబాబు,కళ్యాణ్ గౌడ్, వ్యవసాయ కళాశాల ఏడీ హేమంత్ కుమార్, ఆలపాటి రాజేంద్రప్రసాద్ లు సుంకవల్లి వీరభద్రరావు లు పాల్గొన్నారు.

## ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు

యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, స్వామి నారాయణ స్కూల్ కూడా త్వరలో రాబోతున్నాయని అన్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముఖ్యమంత్రి గురుకులాల్లో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. నగరంలో రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరించాలని, పావలా నష్టపోతే ప్రజలకు రూపాయి వరకు పరిహారం అందిస్తూఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు.

భగవంతుని దయ, ప్రజల ఆశీర్వాదంతో ఖమ్మం జిల్లా పరిధిలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో తనకు భాగస్వామ్యం వహించే అవకాశం లభించిందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఖమ్మం నగరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ రోజ్ లీన, కార్పొరేటర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇఇ లు రంజిత్, కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**టీ మీడియా, అక్టోబర్ 17, ఇల్లెందు:** భద్రాచలం ఐటీడీఏ పరిధి ఆశ్రమ పాఠశాలలో ఇల్లెందు జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఏటీడీఓ భారతి దేవి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇల్లెందు జోనల్ స్థాయిలో మొత్తం 12 పాఠశాలలు ఉన్నాయని, వాటిలో ఏడు బాలుర పాఠశాలలు, ఐదు బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తొలిరోజు శుక్రవారం ఏడు బాలుర పాఠశాలలకు చెందిన బాలురకు వాలీబాల్, కో కో, కబడ్డీ , చెస్, క్యారం, అథ్లెటిక్స్, ఆర్చరీ తదితర మొత్తం ఎనిమిది రకాల ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.అలాగే శనివారం బాలికల క్రీడా పోటీలను నిర్వహించి మొత్తం 275 మంది విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని ఆమె తెలిపారు. విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రీడల వల్ల శారీరిక, మానసికంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. క్రీడల్లో రాణించిన వాళ్ల భవిష్యత్‌లో అన్ని రంగాల్లో రాణిస్తారని, ప్రతి ఒక్కరు క్రీడలపై మక్కువ పెంచుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగమణి, రాష్ట్ర క్రీడా విభాగం నాయకులు బుగ్గ వెంకటేశ్వర్లు, ఎస్ ఓ గోపాలరావు, హెచ్ఎస్ఓ రాంబాబు, కృష్ణవేణి, లక్ష్మీ, సరోజినీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.